**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27`28`12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం :

**విజయవాడ,**
**తేది: 2 మార్చి, 2018.**

## శ్రీకాకుళంలో వామపక్ష కార్యకర్తల అరెస్టుకు ఖండన

ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని శ్రీకాకుళంలో నిరసన దీక్షలు చేస్తున్న వామపక్ష కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

ప్రత్యేక హోదా, వెనుక బడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా నేడు శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో శాంతియుతంగా నిరసన దీక్షలు నిర్వహిస్తున్న సి.పి.యం, సి.పి.ఐ, న్యూడెమోక్రసీ కార్యకర్తలను అరెస్టు చేసి, టెంట్లు పీకివేశారు. సిపియం జిల్లా కార్యదర్శి బి.కృష్ణమూర్తి, సిపిఐ జిల్లా కార్యదర్శి సనపల నరసింహులు, న్యూడెమోక్రసీ నాయకులు నేతింటి నీలంరాజులతో పాటు మొత్తం 15 మందిని అరెస్టు చేశారు. పోలీసు నిర్భంధాన్ని వ్యతిరేకిస్తూ పోలీసు స్టేషన్లోనే సాయంత్రం వరకు నిరసన దీక్షలు కొనసాగించారు. అలాగే నందిగామ మండల కేంద్రంలో మధ్యాహ్నం 1 గంట సమయంలో టెంట్ పీకివేసి అరెస్టు చేశారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.. వెంటనే వీరందరినీ విడుదల చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండించాలని ప్రజాతంత్రవాదులను కోరుతున్నాను.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి